

### ధరణితో భూములకు భద్రత

దండేపల్లి, నవంబర్ 25 : ధరణి పోర్టల్‌తో భూములకు భద్రత ఏర్పడింది. గతంలో ఒకరి భూములు మరొకరికి మార్చిన్రు. అరిగోస పెట్టిన్రు. అధికారుల చుట్టూ తిరిగినా ఎవ్వరూ పట్టించు కోలేదు. రైతుల భూములు తారుమారు కాకుండా, రికార్డుల్లో అవకతవకలు జరుగకుండా, రైతులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చింది. దానిని రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం సరికాదు. ధరణి రద్దు చేయడం వల్ల రైతాంగం ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. మళ్లీ పాత రికార్డులు ఉంటే బడా బాబులు అవకతవకలకు పాల్పడే అవకాశం ఉన్నది. తెలంగాణ రైతులు ప్రస్తుత ప్రభు త్వంలో రైతులు ఎంతో సంతో షకరంగా ఉన్నారు. ఈ కుట్రలను రైతులందరం తిప్పికొడుతాం..

**- దాసరి గణపతి, నంబాల**

# కాంగ్రెస్‌ను నమ్మం..

- **చేతిపార్టీ లీడర్లవి దగాకోరు మాటలన్న రైతులు**
- **మూడు గంటల కరెంట్‌పై ఆగ్రహం**

***ఎన్నికలు వచ్చినయని కాంగ్రెస్ లీడర్ల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు గంటల కరెంట్, టెన్ హెచ్‌పీ మోటర్లు, ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామనే వ్యాఖ్యలపై మండిపడుతున్నారు. కాంగ్రెసోళ్లు, గెలిచేది లేదు.. సచ్చేది లేదని ఎద్దేవా చేస్తున్నారు. వీళ్లను నమ్ముకుంటే మోటర్లకు మీటర్లు పెడుతరని, రైతులను మళ్లీ ఆగం చేస్తరని చెబుతున్నరు. మళ్లీ పచ్చని పల్లెల్లో పగలు పెంచుతరని వాపోతున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారశైలి దారుణంగా ఉందని విమర్శించారు. అందుకే పదేళ్లుగా రాష్ట్రంలో 24 గంటల కరెంటుతో పాటు రైతులకు అన్ని వనరులు సమకూరుస్తున్న సీఎం కేసీఆర్‌కే అండగా ఉంటమని చెబుతున్నారు.***

### రేవంత్‌రెడ్డి ప్రకటనపై కాంగ్రెస్ వాళ్లే నవ్వుతుండ్రు..



చెన్నూర్ రూరల్, నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. పంటలు ఎండి పోయి సరిగ్గా పంటలు పండకపోవడంతో అప్పుల పాలై రైతులు దళారులను ఆశ్రయించేవారు. కానీ తెలంగాణలో సీఎం కేసీఆర్ వచ్చాక రైతులు మంచిగా బతుకుతున్నరు. ఇపుడు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నది. ఒకవేళ రైతు అకాల మరణం చెందితే రైతుల కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం రైతు బీమా ద్వారా అందిస్తున్నది కేసీఆర్ సర్కార్. కాంగ్రెసోల్లు అధికారంలోకి వస్తే ఉన్న కరెంటు తీసేసి 3 గంటల కరెంటు ఇస్తామం టుంన్రు. 10 హెచ్‌పీ మోటర్లు అంటుంన్రు. రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనతో వాళ్ల కాంగ్రెసోల్లే నవ్వుకుం టున్నారు. కాంగ్రెస్ వాళ్లకు ఓట్లతో బుద్ధి చెప్పాలి. మేమంత బీఆర్ఎస్‌కు ఓటు వేస్తాం.

**-రజినీకాంత్, సుబ్బరాంపల్లి రైతు**

### 3 గంటలు ఎట్ల సరిపోతదో కాంగ్రెస్ చెప్పాలే



సీసీసీ నస్పూర్, నవంబర్ 25 : రైతులకు మూడు గంటల కరెంట్ ఎట్ల సరిపోతదో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలె. 24 గంటల కరెంట్‌తో సంతో షంగా వ్యవసాయం చేసుకుంటున్నం. కాంగ్రెస్ పార్టీ లేనిపోని మాట లు చెప్పి రైతులను నిండా ముంచేందుకు తయారై తంది.కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రైతులు మళ్లా రాత్రింబవళ్లు కరెం ట్ కోసం ఎదురుచూడక తప్పదు. మళ్లీ రాత్రిపూట కరెంట్ ఇస్తే పాములు, తేళ్ల కాటుకు గురికాక తప్పదు. కాంగ్రెస్ హయాంలో లోవోల్టేజీ సమస్యతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. రోజుల తరబడి అవి బాగుచేసుకోవడానికి సమయం పట్టేది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన తర్వాత మరొకటి పెట్టడానికి కరెంట్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ బాధలు లేవు. ఈ ప్రాంతంలో పంటలు పండిస్తున్న రైతులంతా 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు పెట్టుకున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి పంటలు పండిం చేది ఇప్పటి వరకు మాకు తెల్వదు.సీఎం కేసీఆర్ ఇంత మంచిగా ఇస్తున్న 24 గంటల కరెంట్‌కు బదులు కాంగ్రెస్ ఇస్తామంటున్న 3 గంటల కరెంట్ మాకు అవసరంలేదు.

**- బత్తిని శేఖర్, నస్పూర్ గ్రామ రైతు**

### కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత రోజులే

భీమారం, నవంబర్ 25 : కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత రోజులే. ఆ పార్టీ పాలన అంటేను దరిద్రం. ఒక్క మంచి పనైనా చేసిందా చెప్పాలి. కరెంట్ సక్కగ ఇయ్యలే, నీళ్లి య్యలే, కండ్ల ముందే ఎంతో మంది రైతులు చనిపో యినా కనికరించలేదు. ఆఖరకు అప్పుల బాధతో చనిపో యారు పట్టించుకోలేదు. ఇప్పుడు మాయ మాటలు చెప్పి ముందుకు వస్తుంది. దాన్ని నమ్మే సమస్యనే లేదు. ఇప్పుడు తెలంగాణ సర్కారు 24 గంటల కరెంట్ ఇస్తుం ది. తిప్పలు లేకుంట పంటలేసుకుంటున్నం. 3 గంటల కరెంట్ ఎలా సరిపోతుందో చెప్పాలి. తెలిసీ తెల్వక మాట్లాడి ఇజ్జత్ తీసుకుంటున్నరు. తప్పకుంట ఆ పార్టీకి బుద్ధి చెప్తాం.

**- ఎ. సుంకరి భీమేశ్, రైతు, భీమారం**

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇబ్బందే



సీసీసీ నస్పూర్, నవంబర్ 25 : మాది కాసిపేట మండలం. నేను సింగరేణిలో పనిచేసి దిగి పోయిన. నస్పూర్‌లో 2 ఎక రాల భూమి కొనుక్కొని ఎవుసం చేస్తున్న. సీఎం కేసీ ఆర్ 24 గంటలు ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా ఇస్తున్నరు. సమయానికి ఎరువులు దొరుకుతున్నయ్. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతులంతా సంతోషంగా పంట సాగు చేసుకుంటున్నరు. రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంటిస్తే సరిపోతుం దంటున్నడు. అట్లయితే మళ్లా పాతరోజులే వస్తయి. రైతుల బతుకులు బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టంలేదనిపిస్తుంది. వ్యవసాయం చేసే వారు 10 హెచ్‌పీ మోటర్లు వాడరు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ గోసలు, కాలి పోయిన మోటర్లను బాగుచేసుకోవడానికి అరిగోసలు పడ్డం. మళ్లీ కాంగ్రెస్ వస్తే పాతరోజుల పరిస్థితి తప్పేటట్లు లేదు. 24 గంటల కరెంట్‌తో అవ సరం ఉన్నప్పుడు పొలానికి నీరుపెడుతున్న. కాంగ్రెస్‌కు ఓటు వేసి మళ్లీ ఇబ్బందులపాలు అయ్యేకంటే.. రైతుల కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ వెంటే ఉన్నది బెటర్.

**- మేడ రాజలింగు, రైతు, నస్పూర్**

### మళ్లీ కొట్లాటల రాజ్యం అయితది..



చెన్నూర్ రూరల్, నవంబర్ 25: గతంలో ధరణి లేన ప్పుడు ఎవరి రాజ్యం ఉంటే వారిదే భూమి అన ట్లు ఉండేది. రికార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకొ ని పలువురు అనేక అక్ర మాలకు పాల్పడ్డారు. దీం తో చాలా మంది రైతు లు అరిగోస పడ్డారు. లొల్లులు, కొట్లాటలు, చంపుకున్న వాళ్లున్నరు. ఇంకా కోర్టుల చుట్టు తిరుగుతున్న వారు చాలా మంది ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పుతున్న మాటల్లో నిజాయితీ కనిపించడం లేదు. పక్కరాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చారు. అక్కడ ఒక్క హామీ కూడా నెరవేరక పోవ డంతో రైతులు రోడ్డెక్కి గోస పడు తున్నారు. మనకు అలాంటి కష్టాలు, మన ధరణి రద్దు కాకుండా ఉం డాలంటే మనం మళ్లీ కేసీఆర్ సారును సీఎం చేయాలి. లేకుంటే మళ్లీ మన ఆగం అవుతాము. మన పిల్లల భవి ష్యత్ కూడా మన చేతుల్లో లేకుండా చేస్తారు. కొట్లాట పెట్టుకొని తెచ్చు కున్న తెలంగాణలో మళ్లీ మనలో మనకే కొట్లాట పెడుతరు.

**-గర్రెపల్లి వెంకటస్వామి, కొమ్మెర**



### కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలు చాలు

సీసీసీ నస్పూర్, నవంబర్ 25 : 15 సంవత్సరా లుగా వ్యవసాయం చేస్తున్న. కాంగ్రెస్ గవర్న మెంట్‌లో కరెంట్ కోసం ఎంతో కష్టపడ్డాం. ఇప్పుడు కాంగ్రెస్ మూడు గంటలు సరిపోతుం దని అంటే మళ్లీ పాత రోజులు గుర్తుకువస్తు న్నయ్. మా వ్యవసాయ పనులు వెనక్కివెళ్లినట్లే అనిపిస్తుంది. మా పొలం దగ్గర నేను 5 హెచ్‌పీ మోటర్లు పెట్టి పంట పండిస్తున్న. కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేక 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలం టున్నరు. అది సాధ్యమయ్యే పనికాదు. వాటి సామాను సరిగా దొరకదు. రిపేర్లు చేయడానికి వీలు కాదు. ఈలోగా వేసిన పంట మొత్తం ఎం డిపోతుంది. మాకు 24 గంటల కరెంటుతో ఇంత సులభంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుం డా పంటలు పడుతుంటే.. కాంగ్రెస్ పార్టీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుమనడం, మూడు గంటల కరెంటు సరిపోతుందని అనడం చూస్తుంటే కాంగ్రెసోళ్లకు వ్యవసాయంపై అసలు అవగా హనే లేదు. కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను మళ్లా మేము కొనితెచ్చుకుంటామా.. వారి మాటలు రైతులు నమ్మే పరిస్థితి లేదు. మా ఓటు 24 గంటల కరెంట్‌కే.

**- జాబ్రిగౌస్, నస్పూర్ గ్రామ రైతు**

### 3 గంటలు కరెంటిస్తే గోస తప్పదు



కన్నెపల్లి, నవంబర్ 25 : కాంగ్రెసోళ్లు రైతులకు మూడు గంటలు కరెంటు సరిపోతుందని అని చెప్పడం విడ్డూరంగా ఉంది. మూడు గంటల కరెంటుతో రైతులు గోస పడుతరు. 24 గంటలు విద్యుత్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కు తుంది. రైతులను ఇబ్బంది పెట్టేందుకు కాంగ్రెసోళ్లు మరోసారి సిద్ధమైన్రు. రైతులు ఎవరూ కాంగ్రెస్‌ను నమ్మరు. బీఆర్ఎస్‌ను రైతులందరూ గెలిపిం చుకుంటరు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి.

**- నరేశ్, రైతు, జన్కాపూర్**



### కాంగ్రెస్‌ను రైతులు నమ్మరు

కన్నెపల్లి, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీని రైతులు నమ్మరు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే మోసాలు, దళారుల రాజ్యం వస్తుంది. పట్వారీ వ్యవస్థ మాకొద్దు. మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగలేం. పనికిమాలిన కౌలు చట్టం ఎందుకు. రైతుల మధ్య పంచాయతీ పెట్టేందుకు కా్రంగెస్ కుట్రలు చేస్తుంది. మీ సేవకు పోతే ఒక్క రోజుల్లో భూమి రిజిస్ట్రేషన్,మ్యూటివేషన్ కూడ అవుతుంది.ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఎవరికి లంచాలు కూడా ఇవ్వాల్సిన పని లేదు. ఇంత మంచి ధరణి పోర్టల్‌ను తెచ్చిన సీఎం కేసీఆర్‌కు ఎల్లపుడు రుణ పడి ఉంటాం కాంగ్రెస్ అభ్యర్థుల మాటలను రైతులు నమ్మరు. బీఆర్ఎస్ పార్టీకే రైతుల మద్దతు పూర్తిగా ఉంటుంది. **- గుండయ్య, రైతు, రెబ్బెన**

### కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లా రైతుల బతుకులు ఆగమైనట్లే



లక్షెట్టిపేట, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీలు మళ్లా మన తెలంగాణల అడుగు పెడితే ఎవుసాన్ని నమ్ముకున్న మా లాంటోళ్ల బతుకులు ఆగమైనట్లే. రేవంతురెడ్డి రాకముం దే రైతులకు మూడు గంటల కరెంటు చాలు, 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటే చాల్తది అంటుండు. ఆళ్లు పాలించినప్పుడు ఇదే ఇచ్చి సూత్తె ఎమైతుండెనో. ఇప్పుడు కండ్లు మండుతున్నయ్ కావచ్చు కేసీఆర్ సారును చూస్తుంటే. పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకొని సచ్చిపోయిన కుటుంబాల పాపం మొత్తం కాంగ్రెస్ నాయకులకు తాకే, ఆ పార్టీ కనిపించకుండా పదేండ్లు పోయింది. ఇప్పు డు మళ్లా వచ్చి మూడు గంటల కరెంటు చాలు. పెద్ద మోటర్ పెట్టుకుంటే నీళ్లు పారుతై అని చెప్పుకుంటా రైతులను నమ్మి ద్దామని చూస్తుండ్రు. ఎన్ని గంటల కరెంటు కావాలి, ఎలా ఎవుసం చేసుకోవాలనేది మొత్తం నేర్చు కున్నం. మా కరెంటు మాకు, మా నీళ్లు మాకు, మా భూములు మాకు ఇచ్చి మా కుటుంబాల్లో వెలుగు నింపిన కేసీఆర్ సారు ఉన్నంత కాలం కాంగ్రెస్‌కు ఓటు వేసిది లేదు. మాకు సీఎం కేసీ ఆర్ సారే కావాలే.

**- ఓగేటి రాజన్న, పాత కొమ్ముగూడెం, లక్షెట్టిపేట మండలం.**

### రైతు ప్రశాంతంగా ఉండడం కాంగ్రెస్‌కు ఇష్టముండదు



దండేపల్లి నవంబర్ 25: మాది దండేపల్లి మండలం నంబాల గ్రామం.రైతులు ప్రశాం తంగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం ఉండదేమో. అందుకే మాయమాటలతో మళ్లీ మోసం చేయడానికి వస్తున్నారు. కరెంటుపై కాంగ్రెస్ మాటలను నమ్మితే మళ్లీ పాత రోజులు వస్తయ్. రైతులను ఇబ్బంది పెట్టే కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించవద్దు. తెలంగాణ రాక ముందు ఉన్న కరెంటుతో మేము చాలా ఇబ్బంది పడ్డాం. మాటిమాటికీ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. తెలంగాణ సర్కారు వచ్చినంక కేసీఆర్ సార్ నాణ్యమైన కరెంటు ఇస్తున్నడు. కాంగ్రెస్ పాలనలో బతికినోళ్లు ఎవరు. అరిగోసపెట్టిన కాంగ్రెస్‌ను దగ్గరికి రానీయద్దు.

**- గోపతి రాజయ్య, నంబాల**